# మోడల్ పేపర్

## సర్వ శిక్షా అభియాన్ - ఆంధ్రప్రదేశ్

## సంగ్రహణాత్మక మదింపు - I (2014-2015)

## 6వ తరగతి - సామాన్యశాస్త్రం

విద్యార్థిపేరు : ........................................................................ సమయం : 2½ గంటలు

క్రమ సంఖ్య : .................................................................................... మార్కులు : 100

| విద్యా ప్రమాణాలు | I విషయావగాహన | II ప్రశ్నించడం పరికల్పనలు | III ప్రయోగాలు క్షేత్ర పరిశీలనలు | IV సమాచార సేకరణ నైపుణ్యాలు ప్రాజెక్టులు | V బొమ్మలు గీయడం నమూనాలు తయారు | VI ప్రశంస, విలువలు, జీవవైవిధ్యం, నిజ జీవిత వినియోగం | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| క్రమ ప్రశ్నల సంఖ్య | | | | | | | |
| కేటాయించిన మార్కులు | | | | | | | |
| పొందిన మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

**I. విషయావగాహన. (40 మార్కులు)**

**1. ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులు రాయుము. 2×10= 20మా**

అ. మీ ఇంటిలో పారదర్శక పదార్థాలతో తయారైన వస్తువులు ఆపారదర్శక పదార్థాలతో తయారైన వస్తువులు ఏవేవి ఉన్నాయో ఉదాహరణలు రాయండి.

ఆ.

ఆ. శాఖాహార జంతువులు, మాంసాహార జంతువులు ఆహార సేకరణలో వాటి శరీర భాగాలను ఉపయోగించే విధానంలో నీవు గమనించిన తేడాలు రాయుము.

జ.

ఇ. రబ్బరు, ఇనుముతో తయారు చేసుకొనే వస్తువులకు 5చొప్పున ఉదాహణలు రాయండి.

జ.

**2. కింది వాటికి సమాధానాలు రాయుము. 2×5=10మా**

అ. శాఖాహారం కన్నా, మాంసాహారం వండటానికి ఎక్కువ దినుసులు వాడుతారు కారణం ఏమిటి.

జ.

ఆ. వేరు వేరు ప్రాంతాలలో వేరు వేరు ఆహారపు అలవాట్లు వుండటానికి గల కారణాలు ఏమిటి?

జ.

**3. కింది ప్రశ్నలకు జవాబులు రాయుము. 5×1=5మా**

అ. మీ ఉపాధ్యాయుడి టేబుల్ ఏయే పదార్థాలచేత తయారైనది?

జ.

ఆ. దిక్సూచి దగ్గరకు అయస్కాంత పదార్థాలను తీసుకొని రాకూడదు. ఎందుకు ?

జ.

ఇ. కుక్కకు పదునైన దంతాలు వుండటం వలన ఉపయోగం ఏమిటి?

జ.

ఈ. మొక్కలు, జంతువులు రెండింటిని తినే జంతువులకు ఉదాహరణలు రాయుము ?

జ.

ఉ. ప్యాకెట్లో నిలువ వుంచిన ఆహార పదార్థాలు కొనేముందు గమనించవలసిన అంశాలు ఏవి ?

జ.

**4. సరియైన సమాధానమును గుర్తించుము. 10 × ½ = 5 మార్కులు**

అ. మంచు నీరుగా మారే ప్రక్రియను .................. అంటారు. ( )

ఎ) సాంద్రీకరణం బి) ద్రవీకరణం సి) భాష్పీభవనం డి) వడగండ్లు

ఆ. పొగబెట్టడం ద్వారా ఎక్కువ కాలం నిల్వవుంచేవి. ( )

ఎ) చేపలు బి) వంకాయలు సి) మామిడి డి) నిమ్మకాయలు

ఇ. ఆహారం వెతికి పట్టుకొనుటకు కుక్క ఉపయోగించే భాగము .............. ( )

ఎ) చెవులు బి) కాళ్ళు సి) ముక్కు డి) చేతులు

ఈ. అయస్కాంతము సూచించే దిశలు ............. ( )

ఎ) తూర్పు-పడమర బి) పడమర-ఉత్తరం సి) ఉత్తరం-దక్షిణం డి) దక్షిణం-తూర్పు

ఉ. ఈశాన్య ఋతుపవనాల కాలము ........... ( )

ఎ) జనవరి - ఫిబ్రవరి బి) నవంబర్-డిశెంబర్

సి) జూన్-జూలై డి) జూన్ - సెప్టెంబరు

ఊ. జలగ ............ సహాయంతో రక్తాన్ని పీలుస్తుంది. ( )

ఎ) చూషకాలు బి) దంతాలు సి) నాలుక డి) నోరు

ఋ. కాగితమునకు నూనె అంటుకున్నప్పుడు అది ............. ( )

ఎ) పాక్షిక పారదర్శకం బి) పారదర్శకం సి) అపారదర్శకం డి) నూనె పదార్థం

ౠ. పాత్రను బట్టి ఆకారమును మార్చుకోని పదార్థంను ............. అంటారు. ( )

ఎ) ద్రవ పదార్థం బి) ఘన పదార్థం సి) వాయు పదార్థం డి) స్థిర పదార్థం

ఎ. ........ మొక్కలలో ఆకులను ఆహారంగా తీసుకుంటాము. ( )

ఎ) క్యాబేజి బి) వంకాయ సి) కాలిఫ్లవర్ డి) క్యారెట్

ఏ. కింది వాటిలో నీటిలో కరగనిది ........ ( )

ఎ) ఉప్పు బి) కిరోసిన్ సి) చెక్కెర డి) బెల్లము

**II. ప్రశ్నించడం - పరికల్పన చేయడం. $2 \times 5 = 10$ మార్కులు**

**కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

అ. ఆహారం నిల్వచేయడం గురించి తెలుసుకొనుటకు నీవు ఎటువంటి ప్రశ్నలు అడుగుతావు?

ఆ.

ఆ. ప్రకృతిలో అయస్కాంత పదార్థములు లేకపోతే ఏమౌతుంది?

జ.

III. **ప్రయోగాలు – క్షేత్ర పరిశీలనలు** **2 × 5 = 10 మార్కులు**

**కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

అ. "వంటింట్లో మేఘాలు" ప్రయోగమును నీవు చేసిన విధానమును వరుస క్రమంలో రాయుము ?

జ.

ఆ. దండయాస్కంతమును ఉపయోగించి సూదిని అయస్కాంతముగా మార్చే ప్రయోగ విధానమును క్రమములో రాయుము ?

జ.

**IV. సమాచార నైపుణ్యాలు – ప్రాజెక్టు పనులు** **3×5=15 మార్కులు**

అ. ఆహారం నిల్వచేసే వివిధ పద్ధతుల గురించి మీరు సేకరించిన ఆధారంగా ఏవైనా రెండు పద్ధతుల గురించి రాయండి?

జ.

ఆ. మీ ప్రాంతంలో పెరిగే ఆహార మొక్కల జాబితా రాయండి. ఏ మొక్కలో ఏ భాగాన్ని ఆహారంగా తీసుకొంటామో పట్టిక తయారు చేయండి.

| మొక్క పేరు | ఆహారంగా తీసుకొనే భాగము |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |
| | |

**V. బొమ్మలు గీయడం – నమూనాలు తయారు చేయడం.** **2×5=10 మార్కులు**

అ. మీ పాఠశాలలో వున్న అయస్కాంత పదార్థాలతో తయారైన ఏవేని రెండు వస్తువుల బొమ్మలు గీయండి.

ఆ. పాఠశాల ఆవరణంలో వుండే వివిధ ఆవాసాలను సూచిస్తూ పటాన్ని తయారు చేయండి.

జ.

**VI. అభినందించడం – సౌందర్యాత్మక స్పృహ – విలువలు – నిజజీవిత వినియోగం – జీవవైవిధ్యం**

**3×5=15 మార్కులు**

అ. వర్షం కురవడం ప్రకృతి గొప్పదనం అన్న వాక్యమును నీవు ఎలా సమర్థిస్తావు ?

జ.

ఆ. రాము ప్యాకెట్‌లోని ఆహార పదార్థమును కొనేముందు వాటిమీద వివరాలను పరిశీలించి కొన్నాడు. అతను ఏయే అంశాలను పరిశీలించి వుంటాడు ?

జ.

ఇ. మనం ఇంటిలో పెంచుకొనే కుక్క / పిల్లి / ఆవు మొదలైన జంతువులు మీ పట్ల ప్రేమను చూపిస్తాయి కదా! వాటిని చూస్తే నీకు ఏమనిపిస్తుందో రాయండి?

జ.